ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 22.05.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆంధ్రప్రదేశ్లో ఏర్పడే కొత్త ప్రభుత్వ సహకారంతో , తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.
2. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలతో రైతాంగాన్ని మోసం చేస్తోందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి, BJP రాష్ట్ర అధ్యక్షులు G కిషన్ రెడ్డి ఆరోపించారు.
3. రాష్ట్రంలో గత పదేళ్లల్లో లేని కరెంట్ కోతలను ప్రజలు ప్రస్తుతం చూస్తున్నారని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ఆరోపించారు.
4. తెలంగాణలో వచ్చే 72 గంట్లలో పలు చోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు కురియవచ్చునని భారత వాతావరణ శాఖ తెలిపింది.

**CM-TIRUMALA:**

ఆంధ్రప్రదేశ్లో ఏర్పడే కొత్త ప్రభుత్వ సహకారంతో , రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి సాధించేలా కృషి చేస్తానని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ఉదయం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ముఖ్యమంత్రి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో ముఖ్యమంత్రి దంపతులకు వేద పండితులు ఆశీర్వచనం పలుకగా, అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేసి శేష వస్త్రాన్ని , శ్రీవారి జ్ఞాపికను అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడుతూ ... త్వరలో ఆంధ్రప్రదేశ్లో ఏర్పాటు అయ్యే కొత్త ప్రభుత్వ సహకారంతో , రెండు రాష్ట్రాల మధ్య సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. తిరుమలలో , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున కళ్యాణ మండపం నిర్మాణానికి, వసతి గృహం ఏర్పాటుకు , నూతన ప్రభుత్వ సహకారం తీసుకుంటామన్నారు.

ముఖ్యమంత్రి వెంట ఆయన సతీమణి, కుమార్తె, ఇతర కుటుంబ సభ్యులు ఉన్నారు. రేవంత్ రెడ్డి తిరుపతిని సందర్శించడం ఇదే మొదటిసారి.

**MSL**

**KISHAN:**

రాష్ట్ర రైతులను అన్నివిధాల ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నా , కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలతో వారికి నష్టం కలిగిస్తోందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి , BJP రాష్ట్ర అ ధ్యక్షులు G కిషన్ రెడ్డి ఆరోపించారు. హైదరబాద్ లో ఈరోజు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో రైతు రుణాలు మాఫీ చేస్తామని, కాంగ్రెస్ హామీ ఇచ్చి ఇంత వరకు హామీలను అమలు చేయలేదని , ఆరోపించారు. సన్న , దొడ్డు రకాలనే తేడా లేకుండా కల్లాల్లోని ధాన్యానికి 500 రూపాయిలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎంత పెద్దమొత్తంలో అయినా ధాన్యం తడిసినా, రంగుమారినా కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను మరోసారి మోసగిస్తోందని ఆరోపించారు. రెండు లక్షల రూపాయిల పంట రుణాల మాఫీ , కౌలు రైతులకు 15 వేల రూపాయిలు, వరి పంటకి క్వింటాలుకు 500 రూపాయిల బోనస్ ఇస్తామన్న కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చాక, హామీలను అమలు చేయలేదని ఆరోపించారు.

**MSL**

**BRS:**

సంగారెడ్డి జిల్లా జోగిపేటలో సబ్సిడీ విత్తనాలు పొందేందుకు తమ గుర్తింపు పత్రాలు చూపుతున్న రైతుల ఫోటోలను పంచుకుంటు బిఆర్ఎస్ ఎమ్మెల్యే తారక రామారావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు కురిపించారు. జీలుగు, జనుము విత్తనాల కోసం నిన్న రైతులు గంటల తరబడి క్యూలో నిలబడి ఉన్న రైతుల ఫోటోలను ఆయన ప్రదర్శించారు. ఈ ఘటన గురించి తారక రామారావు సామాజిక మాధ్యమంలో మాట్లాడుతూ... గత ఆర్నెల్ల కాంగ్రెస్ ప్రభుత్వ

పాలనలో అరపై దశాబ్దాల రైతుల కన్నీటి కష్టాలు కనబడుతున్నట్లు ఉందని, గత పదేళ్లలో లేని విద్యుత్ కోతలు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు.

**X**

**CEC:**

ఈనెల 13న  ఆంధ్రప్రదేశ్ మాచర్ల నియోజకవర్గంలోని పోలింగ్ బూత్ లో మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి ఈవీఎం ధ్వంసం చేసిన ఘటనను ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణిస్తోంది. ఈ ఘటనపై ఈ సాయంత్రం లోగా నివేదిక సమర్పించాలని ఆంధ్రప్రదేశ్ సీఈవోను ఆదేశించింది. ఆయనను వెంటనే అరెస్ట్ చేయాలని ఈసి రాష్ట్ర పోలీసుల ను ఆదేశించింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి రామకృష్ణారెడ్డి కోసం విస్తృతంగా గాలిస్తున్నారు. హైదరాబాద్ కు ప్రత్యేక బృందాలను పంపించారు. పోలింగ్ రోజున మొత్తం 9 చోట్ల ఈవీఎం లను ధ్వంసం చేశారని, మాచర్లలోనే ఏడు చోట్ల ఈవీఎం లను ధ్వంసం చేశారని సిఈవో ఎంకే మీనా తెలిపారు. ఇలా ఉండగా రామకృష్ణారెడ్డిని పట్టుకునేందుకు తెలంగాణ పోలీసులు ఆంధ్రప్రదేశ్ పోలీసులతో కలిసి గాలింపు చేపట్టారు.

**DESK/PTC, SNGR**

**TGRTC:**

వాహనాలపై టిఎస్ స్థానంలో టిజి అని వ్రాయాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు టిఎస్ ఆర్టిసి ఇకపై తమ బస్సుల నెంబర్ ప్లేట్లపై టిజి అని రాస్తుందని సంస్థ  మేనేజింగ్ డైరెక్టర్ విసి సజ్జనార్ ప్రకటించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జారీ చేసిన ఉత్తర్వు మేరకు ప్రభుత్వరంగ సంస్థలు, స్వయం ప్రతిపత్తి సంస్థలు, తదితర సంస్థలన్నీ కూడా తమ వాహనాల నంబర్ ప్లేట్లపై టిఎస్ స్థానంలో టిజి అని వ్రాస్తున్నాయి.

PN

**MEETING:**

తెలంగాణ, చత్తీస్ గడ్ సరిహద్దులోని మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లోని వర్తకులు, కాంట్రాక్టులతో భద్రాద్రీ కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఈరోజు సమావేశం నిర్వహించారు. నక్సలైట్ల ప్రభావిత ప్రాంతాల్లో తునికాకు వర్తకులు, కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తునికాకు సేకరించే గిరిజనులకు ఎటువంటి నష్టం జరగకుండా చూడాలని ఆయన కాంట్రాక్టర్లను కోరారు. నిషిద్ధ సిపిఐ మావోయిస్టుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియపరచాలని కోరారు.

**PTC, B.KGM**

ACB

అవినీతి నిరోధక శాఖ సభ్యులు నిన్న అరెస్టు చేసిన హైదరాబాద్ సిసిఎస్ ఏసిపి ఉమామహేశ్వరరావు ను ఈరోజు హైదరాబాద్ నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు. కోర్ట్ అతనికి 14 రోజుల జ్యుడిషల్ రిమాండ్ ని విధించింది. ఏసీబీ అధికారులు నిన్న ఉమామహేశ్వర రావు కు చెందిన పలు చోట్ల సోదాలు చే శారు. నగదు , బంగారం, వివిధ ఆస్తులకు సంబంధించిన పత్రాలను సీజ్ చేశారు. ఉమామహేశ్వరపై ఆదాయా నికి మించి ఆస్తులున్న కేసులో ఏసీబీ దర్యాప్తు చేపట్టిందని ఏసీబీ జాయిం ట్ డైరెక్టర్ YVS Sudheendra తెలిపారు. ఏసీబీ జరిపిన సోదాల్లో ఇప్పటి వరకు ఉమామహేశ్వరం నివాసంలో 35 లక్షల రూపాయల నగదును , 60 తులాల బంగారు ఆభరణాలను ఐదు ప్లాట్లతో సహా 15 ఆస్తులకు సంబంధించిన పత్రాలను జప్తు చేశారు.

<u>**హరీష్ రావు**</u>

జిల్లాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న తడిసిన ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాలని మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. ఈరోజు సిద్దిపేట నియోజకవర్గ పరిధిలోని చిన్నకోడూరు మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి.. రైతుల సమస్యల ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు

మాట్లాడుతూ.. కేవలం సన్న వడ్లకే కాకుండా అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని అన్నారు. రాష్ట్రంలో అవసరమైన పచ్చిరొట్ట విత్తనాల ను రైతులకు అందించాలని, జూన్ నెలలోనే అందరి రైతులకు రూ. 7500 చొప్పున రైతు భరోసా డబ్బులు పంపిణి చేయాలని కోరారు.

సిద్దిపేట జిల్లా పీటీసీ

కామారెడ్డి

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ చివరి దశకు వచ్చిందని, మిగిలిన ధాన్యాన్ని శనివారం లోపు అన్-లోడింగ్ చేసుకోవలసిందిగా, కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ రైస్ మిల్లర్లను కోరారు. ఈరోజు కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రైస్ మిల్లర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ తో కలిసి సమీక్షించారు.

PTC, రాజన్న సిరిసిల్లా

**GADWAL:**

గద్వాల్ జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం సేకరణ ప్రక్రియ వేగిర పరచాలని జిల్లా ప్రత్యేకాధికారి శృతి ఓజా ఆదేశించారు. జిల్లాలోని బీరెల్లి, లట్టిపురం గ్రామాలను జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ తో కలిసి శృతి ఓజా సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఐకేపి నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.

**PTC, GDWL**

**WEATHER:**

తెలంగాణలో వచ్చే 72 గంట్లలో పలు చోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు కురియవచ్చునని భారత వాతావరణ శాఖ తెలిపింది. మే 25 వరకు తెలంగాణకు వాతావరణ హెచ్చరిక జారీ చేస్తూ... భారత వాతావరణ శాఖ ఈ విషయం తెలిపింది. నిన్న ఆదిలాబాద్ లో గరిష్టంగా 42.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది.

**PN**

భాగ్యరెడ్డి వర్మ...

మెదక్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో భాగ్యరెడ్డి వర్మ 136 వ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి విజయలక్ష్మి ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ రమేష్ , జడ్పీ సీఈఓ ఎల్లయ్య ,సంబంధిత అధికారులతో కలిసి భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ ఘనంగా నివాళులు అర్పిం చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భాగ్యరెడ్డి 1906లో షెడ్యూల్డు కులాల బాలబాలికలకు విద్యను నేర్పడం కోసం హైదరాబాదు ఈసామియా బజారులో జగన్మిత్ర మండలి ఆధ్వర్యంలో మొదటి ప్రాథమిక పాఠశాలను ప్రారంభించారన్నారు. భాగ్య రెడ్డి వర్మ అంటరాని కులాల ఉద్ధరణకై 1911లో మన్య సంఘాన్ని ఏర్పాటు చేశారని వివరించారు.

PTC, మెదక్

**EDCET**

రేపు జరుగునున్న తెలంగాణ స్టేట్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ TSEDCET 2024 కు మొత్తం 33,870 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకున్నారని అధికారులు తెలిపారు. ఈ పరీక్షను మొత్తం 79 కేంద్రాలలో రెండు sessions లో అంటే ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు రెండవ సెషన్ మధ్యాహ్నం 2 గంటల నుండి నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు 90 నిమిషాల ముందే చేరుకోవాలని అధికారులు సూచించారు. హాల్ టికెట్లను అధికారిక వెబ్సైట్ https: // edcet.tsche.ac.in నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు. పరీక్షను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని TSEDCET 2024 convenor ప్రొఫెసర్ Mrunalini Talla అన్నారు.

పిఎన్

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 22nd MAY, 2024**

**SDP : HR**

**PAGE NO: 01**

**HOMICIDE:** Some unidentified miscreants have killed a man and woman before setting them on fire at Rayani Cheruvu on the outskirts of Narsapur town in Medak district. The locals have found the charred bodies of the couple this morning and informed the Narsapur Police. The Police have shifted the bodies to Area Hospital Narsapur for postmortem. A case has been registered. The Police were on the job to trace the identity of victims and their killers. PTC/MDK 6

**ACB:** Hyderabad CCS ACP Umamaheshwar Rao who was arrested by Anti-Corruption Bureau sleuths yesterday produced before Nampally court in Hyderabad today. The ACB officials carried out searches at multiple locations belonging to Umamaheshwar Rao yesterday and seized cash, gold and documents pertaining to different properties. ACB Joint Director YVS Sudheendra said a case of assets disproportionate to known sources of income was registered against Umamaheshwar Rao by the ACB and investigation was launched. ACB sleuths during the search operation so far seized 38 lakh rupeesin cash from his house, 60 tolas of gold ornaments, documents pertaining to 17 properties including five flats. The officials also identified a villa owned by the ACP at Shamirpet. Houses of relatives and friends of Umamaheshwar Rao were also searched. SDP 11

**EdCET:** Authorities said 33,879 candidates were registered for the Telangana State Education Common Entrance Test (TS EdCET) 2024 scheduled for tomorrow. The test will be conducted at 79 centres in two sessions i.e., 10 am to 12 noon, and 2 pm to 4 pm. Candidates have been asked to reach the centres 90 minutes prior to commencement of the test. Hall tickets can be downloaded from the website https://edcet.tsche.ac.in. All arrangements are made for smooth conduct of the test," said Prof. Mrunalini Talla, Convener TS EdCET 2024. PN 7

**WEATHER:** The Indian Meteorological Department (IMD) issued a yellow alert to parts of Telangana till May 25. Light to moderate rain or thundershowers are likely to occur at isolated places in several parts of the State, as per the alert. According to an IMD release today, thunderstorm accompanied with lightning and gusty winds are very likely to occur at isolated places in many districts tomorrow also. The highest maximum temperature of 42.8 degrees Celsius was recorded at Adilabad yesterdy, the report added. PN 7

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 22nd MAY, 2024**

**SDP : HR**

**PAGE NO: 02**

**CM-TIRUMALA:** Chief Minister A Revanth Reddy said he was keen to have friendly relations with the new government to be formed in Andhra Pradesh to address inter-state problems. Stating that he prayed for continuing good relations between both the Telugu States and for their development, Chief MInister informed that the Telangana government plans to construct a 'Satram' and 'Kalyana Mandapam' on the hill to provide better facilities to devotees from Telangana.. He said after completion of the ongoing Lok Sabha elections, he would meet Chief Minister of Andhra Pradesh to request him to involve Telangana in providing amenities for the devotees coming to Tirumala temple. Earlier Chief Minister offered prayers at the Tirumala temple. He along with his family members had darshan at the famous hill shrine. Accompanied by his wife, daughter, grandson and other family members Chief Minister participated in the rituals. This was Revanth Reddy's first visit to Tirumala temple after assuming office as the Chief Minister. Talking to media persons, he said MSL 14

**KISHAN:**Union Minister and State BJP President Kishan Reddy accused Congress party of once again deceiving farmers in the State. Speaking to the media at the State party office in Nampally in Hyderabad, Reddy criticised the Congress for failing to fulfill its pre-election promises. He noted that Congress promised to waive farmers' loans within 100 days of coming to power, with a waiver amount of 2 lakh rupees, but has not implemented this promise. Union Minister pointed out that Congress also promised 15,000 rupees under Rythu Bharosa scheme to farmers and tenant farmers, along with a 500 rupees bonus per quintal for paddy crops. However, these promises have not been honoured and Congress government appears to have no intention of implementing them, he alleged. MSL10

**GADWAL:** District Special Officer and Intermediate Education Commissioner Shruti Ojha has directed officials to expedite the collection process of the remaining grains at purchase centers. Shruti Ojha along with District Collector B M Santosh, visited rice grain buying centers in Beerelli and Latti puram villages of Gadwal Mandal in Gadwal district. They assessed facilities at the paddy buying centers run by IKP and inquired about any issues farmers might be facing. She emphasized the importance of weighing grain immediately after it is brought by farmers. PTC/GDWL 7

**BRS:** Bharat Rashtra Samithi (BRS) MLA K.Taraka Rama Rao today intensified his attack on Congress government by sharing photos of an incident in Jogipet, Sangareddy district, where farmers laid out their identity documents in a line to obtain subsidy seeds. Farmers reportedly waited in long queues for hours, placing their documents in line to hold their place for Jeelugu and Janumu seeds yesterday. Highlighting the incident, Rama Rao launched a scathing attack on Congress government on various issues. He said in a social media post that six decades of tearful scenes are seen within six months of Congress rule and witnessing power cuts unseen for ten years. He also commented that after a decade, people are seeing the tragic return of farmer suicides, Rama Rao tweeted. X 10

**CEC:** Election Commission of India (EC) took a serious stance on the case involving Macherla YSRCP MLA Pinnelli Ramakrishna Reddy who was accused of destroying an Electronic Voting Machine (EVM) in a polling booth. The EC directed Andhra Pradesh police to book a case against MLA and arrest him. The CEC instructed AP CEO to submit a report by this evening. Special teams have been dispatched to Hyderabad to apprehend the MLA. Chief Electoral Officer of Andhra Pradesh, MK Meena, stated that EVMs were vandalized in a total of 9 places in the State on the day of polling, with 7 incidents occurring in Macherla alone. He said cases have been filed against MLA under 10 sections of the law. MK Meena said that everyone involved will be held accountable for their actions. Meanwhile the Telangana police also joined the Andhra Pradesh police to nab the absconding MLA. Sangareddy police seized vehicles at Kandi used by MLA and his supporters. DESK/PTC/SNGR 13

**MEETING:** Bhadradri Kothagudem District SP Rohit Raju today held a meeting with the traders and contractors of the Maoist-affected areas of Telangana-Chhattisgarh border in the office. He inquired about the problems faced by the tunica traders due to Maoists and advised the contractors to ensure that there is no harm to tribal people who depend on the collection of tunica in the Maoist affected areas. He informed the contractors that any information about banned CPI-Maoists should be immediately reported to the police. PTC/B.KGM 7



**TGRTC:** Following the directions from the State government's order to replace all references to "TS" with "TG" in the nomenclature usage, TSRTC has been now changed to TGSRTC. The Managing Director (MD) VC Sajjanar made an announcement to this effect today. It also replaced TS with TG in all social media handles. The order from the Chief Secretary Santi Kumari asked the changes to be

made to all the State PSUs, agencies, autonomous institutions and any other government bodies and any other official communication. PN 6

**HEADLINES**

1. Chief Minister Revanth Reddy wants to have friendly relations with the new government to be formed in Andhra Pradesh to address inter-state problems.
2. Union Minister and State BJP President Kishan Reddy accuse Congress party of once again deceiving farmers in the State.
3. BRS working president and MLA Taraka Rama Rao allege people are witnessing power cuts unseen for ten years and farmer suicides within six months of Congress rule.
4. IMD forecasts light to moderate rain or thundershowers at isolated places in several parts of the State in next 72 hours. Issues Yellow alert.

**ORDER**

CM TIRUMALA – KISHAN – BRS – TGRTC- CEC -

**BREAK**

ACB – HOMICIDE – WEATHER – MEETING – GADWAL – EdCET – OTHER ITEMS IF ANY…